తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
ఆదివారం
19 అక్టోబర్ 2025

# తెలంగాణ బంద్ ప్రశాంతం

## డిపోలకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు

- జాతీయ రహదారులపై బైఠాయించిన వివిధ పార్టీల నాయకులు
- ప్రైవేట్ వాహనాలు లేక ఇక్కట్లు పడ్డ ప్రజలు
- స్తంభించిన జనజీవనం





➤ మెయిన్‌లో..

# పేద విద్యార్థులకు దాతల సహకారం అవసరం



**చేవెళ్ల, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు సమాజంలోని దాతలు తమ వంతు సహకారం అందించాల్సిన అవసరం ఉందని ఖానాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరజ అన్నారు. శనివారం ఖానాపూర్ గ్రామానికి చెందిన విశ్రాంత ఉద్యోగి కొత్తకాపు నర్సింహా రెడ్డి విద్యార్థులకు రాత పుస్తకాలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగి కొత్తకాపు నర్సింహారెడ్డి మాట్లాడుతూ... తాను ఇదే పాఠశాలలో విద్యనభ్యసించానని తెలిపారు, పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం నిరంతరం అందిస్తానని తెలిపారు. అలాగే పాఠశాల భవనానికి రంగులు వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి కొత్తకాపు ప్రభాకర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందే..

# రిజర్వేషన్లకు చట్టబద్దత కల్పించాలి

## మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు కె. రాజిరెడ్డి



**దోమ అక్టోబర్ 18 జనంసాక్షి :** బీసీలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లకు చట్ట బద్దత కల్పించాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి అని దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె రాజిరెడ్డి తో పాటు పలు పార్టీల నాయకులు పేర్కొన్నారు. శనివారం బీసీ బందు కు మద్దతు గా దోమ మండల కేంద్రం లో జరిగిన నిరసన కార్యక్రమం లోమాజీ జడ్పీటీసీ బీసీ నేత బోయిని లక్ష్మయ్య, కాంగ్రెస్ బీఆరెస్ బీజేపీ పార్టీల అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి,గోపాల్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం,రాజగోపాల్ చారి, చైర్మన్ యాదవ రెడ్డి, మాజీ గ్రాంతలయా డైరెక్టర్ యాదయ్య గౌడ్, రమేష్ గౌడ్, రామన్న మాదిగ, మ్యాకల యాదయ్య తదితరులు మాట్లాడారు జనాభా ఆధారంగా రిజర్వేషన్ లు ఇవ్వాలని కోరారు అన్ని పార్టీల నేతలు కలిసి బీసీ రిజర్వేషన్ పెంపు పై ద్రుష్టి పెట్టాలని కోరారు. బీసీ నేతలు అంత కలిసి బీసీ కులాల వారిని అన్ని సబ్ క్యాస్టులను కలుపుకొని ఒక ప్రణాళిక ప్రకారం నిరసన కార్యక్రమ ప్రణాళికతో నిరసనలు తెలిపి తమ హక్కులను సాధించు కోవాలి అని రాజిరెడ్డి బీసీ నేతలను కోరారు.

# కాంగ్రెస్ పార్టీ తరఫున బీసీల బంద్ కు సంపూర్ణ మద్దతు



**దోమ అక్టోబర్ 18 జనం సాక్షి :** దోమ మండల పరిధిలో ని గోట్ల చెల్క తాండ( మోత్కుల కుంట తాండ ) ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాతులవత్ చందర్ నాయక్. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేననిదోమ మండల పరిధిలో ని గోట్లచెల్క తాండ(మోత్కుల కుంట తాండ) ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాతులవత్ చందర్ నాయక్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధనకై బీసీ సంఘాల ఆధ్వర్యంలో దోమ మండల కేద్రం లో శనివారం నాడు బీసీల బంద్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు తెలియజేశామని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కేల అందరూ ఐక్యతతో ముందుకు సాగాలని వారు తెలియజేశారు .



# మణికొండలో రూ.232 కోట్ల వినియోగంపై ప్రజలకు వివరాలు ఇవ్వాలని బీఆర్ఎస్ డిమాండ్

**రాజేంద్రనగర్, అక్టోబర్18(జనం సాక్షి) :**
మణికొండ పురపాలక సంఘంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం కేటాయించిన రూ.232 కోట్ల నిధుల వినియోగంపై ప్రజలకు సమాచారం ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. పార్టీ నాయకులు మేనేజర్ శ్రీధర్ ద్వారా కమిషనర్‌కి కరపత్రం వినతిని అందజేశారు. ఫిబ్రవరిలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఈ నిధులను బదిలీ చేసిందని, కానీ ఇప్పటివరకు వినియోగ వివరాలు వెల్లడించలేదని వారు పేర్కొన్నారు. రోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీ హాల్స్ వంటి అభివృద్ధి పనులు తక్షణమే చేపట్టాలని బీఆర్ఎస్ కోరింది. ఈ కార్యక్రమంలో అందె లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, శ్రీనివాస్, వెంకటేశ్ భానుచందర్, ఆరీఫ్, సుమ నళిని, బొడ్డు శ్రీధర్, తిరుపతి, అక్షిత్, విశాల్ రెడ్డి, దేవిప్రియ, పరమేశ్, అశోక్, మల్లేశ్ పాల్గొన్నారు.

# పటాసుల విక్రయదారులు నియమ నిబంధనలు పాటించాలి

## ఫైర్ సిలిండర్ అందుబాటులో ఉండాలి : ఫైర్ స్టేషన్ అధికారి ధనుంజయ స్వామి



మర్పల్లి అక్టోబర్ 18(జనం సాక్షి) పటాసుల విక్రయదారులు అగ్నిమాపక శాఖ భద్రత పాటిస్తూ విక్రయాలను జరుపుకోవాలని వికారాబాద్ ఫైర్ స్టేషన్ ఆఫీసర్ ధనుంజయ స్వామి సూచించారు. శనివారం మర్పల్లి మండల కేంద్రంలోని ఏర్పాటుచేసిన టపాకాయ విక్రయ కేంద్రాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. టపాకాయల విక్రయదారులతో ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్వాహకులు ప్రతి ఒక్కరూ ఫైర్ సెఫ్టీ సిలిండ ర్ అందుబాటులో ఉంచుకోవాల న్నారు. నిప్పుకు దూరంగా ఉండాలన్నారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగితే వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందివాలన్నారు.

# ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న విద్యార్థికి ఆర్థిక సహాయం

## మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గుజ్జుల మహేష్



**తలకొండపల్లి అక్టోబర్ 18(జనంసాక్షి):**
తలకొండపల్లి మండల పరిధిలోని మాదాయ పల్లి గ్రామానికి చెందిన ప్రసన్న,గౌతమి,లు గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయాన్ని తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గుజ్జుల మహేష్ వెల్జాల్,మాదాయపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ప్రసన్న,ను పరామర్శించారు. వారి చికిత్స ఖర్చుల నిమిత్తం రూ,5 వేలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి,మాజీ ఎంపీటీసీ మల్లెకిడి అంబాజీ, వెల్జాల్ మాజీ ఉపసర్పంచులు బి.నర్సింలు, అజీజ్, నాయకులు ఆరిఫ్,కృష్ణయ్య గౌడ్,శ్రీనివాస్ గౌడ్, యాదయ్య, చిల్కం ఆంజనేయులు, భాస్కర్, అశోక్, తదితరులు ఉన్నారు.

# బీసీ రిజర్వేషన్లకు బీజేపీ, బీఆర్ఎస్ నే అడ్డంకి

- ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి
- బీసీ బంద్ సంపూర్ణం.. ప్రశాంతం..

**ఉప్పల్ అక్టోబర్ 18 (జనంసాక్షి):** పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం కూడా చేయడం జరిగిందన్నారు. కానీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాకుండా బీజేపీ, బీఆర్ఎస్ అడ్డుకున్నాయని ఆరోపించారు.ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని కోరారు.ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం బీసీ బంద్ సంపూర్ణంగా, ప్రశాంతంగా జరిగింది. కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధి తాఫిక్ ,డివిజన్ అధ్యక్షులు రఫిక్,వాళ్ళపు శ్రీకాంత్ యాదవ్,నామ్ రాజీ రెడ్డి,లుకాస్,అలీం,మెంగ శోభ,బుల్లెట్ అశోక్,భాస్కర్ గంగపుత్ర,జిల్లు బిరాన్,ముత్యాల బాబు రావు,పూస




సత్తయ్య,షాగా శ్రీధర్,చిన్న జంగయ్య,పెద్ద జంగయ్య,సత్తి రెడ్డి,పోలిశెట్టి సుధాకర్, ఓమిట్టు గౌడ్,గొలుసుల స్వామి సందీప్ .భాస్కర్ జి స్వామి,సాయి యాదవ్,నయీమ్,అరుణ్ సాయి,కశ్మల్లా శంకర్,నాగ మల్లయ్య ,డేవిడ్,వెంకట్ చారి,యాదగిరి,అనిల్,పాల్గొన్నారు.

## బీసీ హక్కుల కోసం బంద్ విజయవంతం



**మల్కాజిగిరి,అక్టోబర్ 18 (జనంసాక్షి):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కావాలనే డిమాండ్ తో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన బీసీ బంద్ లో భాగంగా మల్కాజిగిరి లో అన్ని పార్టీల నాయకులు పాల్గొని బీసీ బంద్ ను విజయవంతం చేశారు. బీసీ సమాజ హక్కుల సాధనలో భాగంగా చేపట్టిన ఈ ఉద్యమంలో అనేక రాజకీయ పార్టీల నాయకులు బీసీ సంఘాలు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నేరేడ్ మెట్ చౌరస్తాలో జరిగిన బంద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. 42 శాతం బిసి రిజర్వేషన్ కోసం అన్ని పార్టీలు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, టిడిపి, జనసేన, సిపిఐ, బిఎస్పీ, ఎంఆర్పీఎస్ మరియు బహుజన కులాల చైతన్య వేదిక ల ఆధ్వర్యంలో నాయకులు పార్టీలలో ఉన్న ఉన్నత వర్గాల నాయకులు కూడా అందరూ బిసి బంధుకు మద్దతుగా సైనిక్ పురి చౌరస్తాలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీని ప్రారంభించి వ్యాపార షాపులు బందు చేపిస్తూ నేరేడ్ మెట్ చౌరస్తా లో బాబూజగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుండి ఆనంద్ బాగ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసే ర్యాలీగా బయలుదేరుతూ మల్కాజిగిరి చౌరస్తాలో ధర్నా నిర్వహించి రిజర్వేషన్ వ్యతిరేకుల దిష్టి బొమ్మ దహనం చేశారు.

## బీసీలకు రిజర్వేషన్లు కల్పించాల్సిందే

- కాంగ్రెస్ ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు రావుల పెంటయ్య



**కేశంపేట, అక్టోబర్ 18 (జనంసాక్షి):** బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు రావుల పెంటయ్య అన్నారు. మండల కేంద్రంలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న బీసీ బంద్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా నినాదాలు చేస్తూ వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా మూసివేసే విధంగా పర్యటించారు. ఈ సందర్భంగా రావులపెంటయ్య మాట్లాడు తూ.. రాష్ట్ర జనాభాలో సగం మంది ఉన్న బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో ప్రతిపక్ష హోదాలో ఉన్న బీఆర్ఎస్ పార్టీలు బీసీ రిజర్వేషన్ల పట్ల తమ వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కిసాన్ సేల్ అధ్యక్షులు కోడూరు రాములు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగిళ్ళ భాస్కర్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆవ రాఘవేందర్ , నాయకులు అల్వాల ప్రకాష్ గౌడ్, రావుల యాదయ్య, ఏదిర శ్రీశైలం, రాత్లావత్ సచిన్, అబ్బి రాకేష్, మంగళి శంకరయ్య, దండు శ్రీకాంత్, చరణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## బీసీ బంద్ నేపథ్యంలో ప్రయాణికులను దోచుకుంటున్న ప్రైవేట్ క్యాబ్ డ్రైవర్లు

**ఉప్పల్ అక్టోబర్ 18 (జనంసాక్షి):** బీసీ బంద్ కారణంగా ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితం కావడంతో, ప్రైవేట్ క్యాబ్ డ్రైవర్లు ప్రయాణికులను దోచుకుంటున్నారు. హైదరాబాద్లోని ఉప్పల్ రింగ్ రోడ్డు నుండి దీపావళి పండుగకు సొంత ఊర్లకు వెళ్లే ప్రయాణికుల వద్ద రెట్టింపు చార్జీలు వసూలు చేస్తున్నారు. సాధారణంగా ఉప్పల్ నుండి హన్మకొండకు రూ.400 వసూలు చేయాల్సిన క్యాబ్ డ్రైవర్లు, బంద్ నేపథ్యంలో రూ.800 వసూలు చేస్తున్నారని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ బిసి బంద్ విజయవంతం

- బిసి లకు 42% రిజర్వేషన్ కల్పించే వరకు పోరాటం ఆగదు
- అఖిలపక్ష, బిసి జెఏసి, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్



**కొడంగల్ ,అక్టోబర్ 18 (జనంసాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో అఖిలపక్ష నాయకులు ప్రజాసంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం కొడంగల్ పట్టణ కేంద్రంలో బిసి జెఏసి, అఖిలపక్ష,బహుజన ప్రజాసంఘాల అధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ వాణిజ్య,వ్యాపార సంస్థలు, ప్రైవేట్ విద్యాలయాలు బంద్ చేయడం జరిగింది.అనంతరం వివిధ నాయకులు మాట్లాడుతూ బిసి లకు 42% రిజర్వేషన్లను సాధించుకునేందుకు ఐక్యంగా ఉద్యమిద్దామని తెలంగాణ బంద్ బిసిల హక్కు 42 శాతం రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం తక్షణం అమలు చేయాలన్నారు, బిసి లను నిర్లక్ష్యం చేయడం సమాజానికి అన్యాయం,రాజకీయ,విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని,ఈ ఉద్యమం బీసీల న్యాయహక్కుల కోసం,ఏ పార్టీకి వ్యతిరేకం కాదని, అన్ని వర్గాలు, అన్ని కులాలు, అన్ని రాజకీయ శక్తులు కలసి బీసీల సాధనలో భాగస్వాములై కలిసికట్టుగా బిసిల రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు.

## హైదరాబాద్ బీజాపూర్ 163వ జాతీయ రహదారిపై బీసీ రిజర్వేషన్ల కోసం ధర్నా



**బొంరాస్ పేట, అక్టోబర్ 18 (జనంసాక్షి):** బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిం చాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాల పిలు పుమేరకు నిర్వ హించిన బంద్ బొంరాస్ పేట మండలంలో శనివారం ప్రశాంతంగా కొన సాగింది.కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు హైదరాబాద్ బీజా పూర్ 163వ జాతీయ రహదారి తుంకిమెట్ల ప్రధాన చౌరస్తాలో రోడ్డుపై బైఠా యించి ధర్నా నిర్వహించారు.దీంతో రోడ్డుకు ఇరువైపులా భారీగా వాహనా లు నిలిచిపోయాయి.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై బాల వెంకటరమణ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.ఈ సం దర్భంగా ఏర్పాటు చేసిన ధర్నాను ఉద్దేశించి జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు గౌడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని అందుకు అన్ని పార్టీలో సహకరించి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల న్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జయకృష్ణ, పలువురు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బంద్ విజయవంతం



**మల్కాజిగిరి, అక్టోబర్ 18 (జనంసాక్షి):** మల్కాజిగిరి లోని వివిధ పార్టీల నాయకులు నేరేడ్ మెట్ డివిజన్ పరిధిలోని సైనిక్ పురి జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ధర్నా నిర్వహించడం జరిగింది. బీసీ రిజర్వేషన్ 42 శాతం కొరకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేయాలని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు తోపాటు వివిధ పార్టీ నేతలు బంద్ మరియు ర్యాలీలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్,బి బ్లాక్ అధ్యక్షుడు అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్, నక్క ప్రభాకర్ గౌడ్,ఎస్ ఆర్ ప్రసాద్,యాది చెన్నారెడ్డి, పిట్టల శ్రీనివాస్, బాబు, సత్యనారాయణ, సంపత్ రావు,రాజు,బిజెపి, నాయకులు,బి ఆర్ ఎస్ నాయకులు,తెలుగు దేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చౌదరిగూడ మండల్ బంద్ విజయవంతం

### బీసీసేన జిల్లా ప్రధాన కార్యదర్శి జయ




**జిల్లేడు చౌదరిగూడ (జనంసాక్షి):** బీసీలకు 42%శాతం రిజర్వేషన్ కలిపించాలని తెలంగాణ బంద్ కు పిలుపునిచ్చిన అల్ పార్టీ నాయకులు బంద్ విజవంతం చేశారు. ఇందులో భాగంగా ఆమె మాట్లాడుతూ రంగారెడ్డి బీసీసేన ప్రధాన కార్యదర్శి జయ ఆధ్వర్యంలో జిల్లేడు చౌదరిగూడ మండల్ బంద్ ప్రశాంతంగా కొనసాగిందని ఈ బంద్ కు బిఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, పార్టీలు మద్దతుయిచ్చాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రవేట్ పాఠశాల లు, షాపులు, ముయించడం జరిగిందని పేర్కొన్నారు.ఇప్పటికైనా బీసీలకు న్యాయం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో జయశ్రీకాంత్.చెన్నయ్య. దామోదర్. రాజు. మహిళలు అల్ పార్టీ మండల్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# బీసీ బిల్లును పార్లమెంటులో ఆమోదింప చెయ్యాలి

## కీసరి నర్సిరెడ్డి



**హయత్ నగర్, అక్టోబర్ 18 (జనంసాక్షి):** హయత్ నగర్ సర్కిల్ సిపిఐఎం పార్టీ ఆధ్వర్యం లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని, బీసీ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి పార్లమెంటులో ఆమోదింప చేయాలని కోరుతూ హయత్ నగర్ బస్సు డిపో వద్ద ధర్నా నిర్వహించారు. బస్సు డిపో నుండి భాగ్యలత, గణేష్ టెంపుల్, కాంప్లెక్స్, సుష్మ టాకీస్, హయత్ నగర్ బస్ స్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, బంద్ ను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు కీసరి నర్సిరెడ్డి మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్ విషయం లో బిజెపి ద్వంద్వ వైఖరి అవలంబిస్తుందని వారు అన్నారు. బిజెపి ఒక వైపు 42% బీసీల రిజర్వేషన్లను రాష్ట్రం లో సమర్థిస్తూ కేంద్రంలో వ్యతిరేకించడం తో పాటు గవర్నర్ చేత శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించి పంపిన బిల్లును పక్కన పెట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాకుండా అడ్డుపడుతుందని వారు తెలిపారు. హయత్ నగర్ డిపో నుండి నేషనల్ హైవే పై, భాగ్యలత, రైతు బజార్, గణేష్ టెంపుల్, వనస్థలిపురం డీ మార్ట్ ముందు ధర్నా నిర్వహించి, నేషనల్ హైవే నుండి యు టర్న్ చేసుకొని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ దగ్గర యూటర్న్ వరకు షాప్ లను బంద్ చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, హయత్ నగర్ సర్కిల్ కమిటీ సభ్యుడు చింతపల్లి కృష్ణయ్య, పార్టీ శాఖ సర్కిల్ కమిటీ సభ్యులుగణేష్ గౌడ్, చెన్నారం మల్లేష్, ముషం నరహరి, ఐద్వా నాయకురాలు సంధ్య, సిపిఐ ఎం నాయకులు సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, పబ్బు సత్యనారాయణ గౌడ్, రాసూరి బిక్షపతి, చిట్యాల నరసింహారెడ్డి, చిట్యాల జనార్దన్ రెడ్డి, నాయిని శ్రీనివాస్, గంగుల శ్రీనివాస్ రెడ్డి, దోనూరు బుచ్చిరెడ్డి, జనార్దన్ గౌడ్, నర్సిరెడ్డి, యాదిరెడ్డి, నాగేందర్, ఏ బూసి నరసింహ, ఎస్ఎఫ్ఐ నాయకులు వంశీ, పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్ల కోసం విజయవంతమైన బంద్

## పాల్గొన్న తోటకూర వజ్రేష్ యాదవ్



**బోడుప్పల్ (జనంసాక్షి):** 42 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్ల డిమాండ్‌పై రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు చేపట్టిన బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఉప్పల్ డిపో వద్ద జరిగిన కార్యక్రమంలో తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు. బోడుప్పల్, పీర్జాదిగూడ జంట మున్సిపల్ కార్పొరేషన్ల బీసీ నాయకులు, సంఘాలు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తోటకూర వజ్రేష్ యాదవ్, "రాహుల్ గాంధీ సూచనలతో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీ కులగణన చేసి, అసెంబ్లీలో బిల్లును పాస్ చేయించడం మా కాంగ్రెస్ పార్టీ ఘనత," అని తెలిపారు. గవర్నర్ ఆమోదం కోసం పంపిన బిల్లును కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆయన మండిపడ్డారు.అలాగే బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు బీసీలకు కేవలం కపట ప్రేమ చూపిస్తూ ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని, ఈ దిశగా పోరాటం కొనసాగిస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమం లో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు పోగుల నర్సింహ్మా రెడ్డి, పీర్జాదిగూడ మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, సీనియర్ నేతలు కొత్త కిషోర్ గౌడ్, పొన్నం తరుణ్ గౌడ్, బొమ్మకు కళ్యాణ్, రసాల వెంకటేష్ యాదవ్, కొత్త చందర్ గౌడ్, సింగిరెడ్డి పద్మ రెడ్డి, బింగి జంగయ్య యాదవ్, చీరాల నరసింహ, పులకండ్ల జంగారెడ్డి, దానగళ్ల యాదగిరి, వేముల కేశవనాదం గౌడ్, జెన్న రాజు పాల్గొన్నారు.

# పత్తి విక్రయించే రైతులకు ప్రభుత్వం కొత్త యాప్

- కాపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతు నేరుగా స్లాట్ బుక్ చేసుకునే అవకాశం
- ఆధార్ కార్డుకు మొబైల్ లింక్ అనుసంధనం తప్పనిసరి
- రైతులు ఆయా గ్రామాల ఏఈఓలను సంప్రదించండి
- మండల వ్యవసాయ అధికారి పోలప్ప

**బొంరాస్ పేట,అక్టోబర్ 18 (జనంసాక్షి):** పత్తి పండించిన రైతులు తాము పండించిన పంటను విక్రయించేందుకు ప్రభుత్వం సరికొత్త యాప్ ను తీసుకువచ్చిందని మండల వ్యవసాయ అధికారి పోలప్ప అన్నారు.రైతులు తమ పొలాల్లో సాగు చేసిన పత్తి పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించేందుకు రైతులు తమ స్మాట్ ఫోన్లో" కాపాస్ కిసాన్ యాప్"ను డౌన్లోడ్ చేసుకుని నేరుగా స్లాట్ బుక్ చేసుకొనే వేసులుబాటు కల్పించిందన్నారు.ఇందుకుగాను రైతులు ఆధార్ కార్డుకు లింకు ఉన్న మొబైల్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకుని అందులో కేటాయించిన తేదీ సమయంలోనే పత్తిని మిల్లుకు తరలించాలన్నారు.రైతులు ఆధార్ కార్డుకు లింకు ఉన్న మొబైల్ నెంబరు ముందుగా ఏఈవో లాగిన్ లో సరిచూసుకోవాలన్నారు.యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకున్న రైతుల పత్తి మాత్రమే కొనుగోలు చేయడం జరుగుతుందని మండల పరిధిలోని రైతులు గమనించాలని కోరారు.





# భారతీయ కిసాన్ సంఘం రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం



**మొయినాబాద్ అక్టోబర్ 18 (జనంసాక్షి) :** జాతీయ కార్యకారిణి సభ్యులు , తెలంగాణా బాద్యుడు శ్రీ నానా ఆక్రే జి, రాష్ట్ర కోశాధికారి శ్రీ మాణిక్య రెడ్డి,జిల్లా అధ్యక్షుడు సామా మాధవరెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా శ్రీ నానా ఆక్రే జి మాట్లాడుతూ సంఘం నిర్మాణం పై దృష్టి పెట్టి రైతులను సంఘటిత పరిచిన అన్నీ సమస్యలు సాదించు కొనవచ్చును అని చెబుతూ ప్రతి జిల్లా స్థాయి కార్యకర్తకూ 2 మండలాలూ మరియు ప్రతీ మండలంలో 4 గ్రామాల చొప్పున బాద్యత తీసుకోవాలని సంఘం విస్తరణ చేయాలని దీంతో పాటు రైతులకు గో ఆధారిత వ్యవసాయ ప్రాముఖ్యత తెలియ చేయాలని చెప్పారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ,ఫాసల్ భీమా అమలు పరుచాలని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీలు వేరైన రైతులు అంత ఒక్కటే, రైతు బాగు పడితేనె దేశం బాగుండేది అని శ్రీ మాణిక్య రెడ్డి అన్నారు.

# బిజెపితోనే గ్రామాల అభివృద్ధి

## బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కల్వకోలు తిరుపతి



**కేశంపేట, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కల్వకోలు తిరుపతి అన్నారు. మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో ఎంపీ నిధులు రెండు లక్షల 50వేల రూపాయలతో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ.. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం , ఐమాక్స్ లైట్ల ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయాలని ఎంపీ డీకే అరుణ కు కొద్ది రోజుల క్రితం వినతి పత్రాన్ని అందించడం జరిగిందన్నారు. స్పందించిన అరుణమ్మ ఐమాక్స్ లైట్ల ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. గ్రామ అభివృద్ధికి ఎంపీ అరుణమ్మ నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్టు తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎంపీ అరుణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శివకుమార్ , యాదగిరి, సురేష్ చారి, నారాయణ, వెంకటయ్య, శేఖర్, శ్రీను, సుమన్ రెడ్డి, జంగయ్య గౌడ్, వెంకటయ్య, యాదగిరి, రాజు, నరేష్, రామకృష్ణ పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది



**మర్పల్లి అక్టోబర్ 18 (జనంసాక్షి):** ఎన్నికల మేనిఫెస్టోలో కామారెడ్డిలో ఇచ్చిన బీసీ డిక్లరేషన్కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు శనివారం మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుండి నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. పాత బస్టాండ్ రోడ్డుపై బైఠాయించి బీసీల రిజర్వేషన్ కోసం మద్దతు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి బిఆర్ఎస్ ప్రభుత్వాలు కుమ్మక్కై బీసీల రిజర్వేషన్ల కు అడ్డుపడుతున్నాయని, బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే వారికి కడుపు మండుతుందన్నరు. ఇచ్చిన మాట ప్రకారం కులగనన చేపట్టి బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలని నిర్ణయించి శాసనసభ ద్వారా ఆమోదం తెలిపి రాష్ట్రపతి గవర్నర్ వద్దకు బిల్లును పంపించామని గుర్తు చేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో తీసుకువస్తే నోటి కాడికి వచ్చిన ముద్దను లాగేసారాన్ని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంజాయి మొక్కలు సాగు చేసిన నిందితుడి రిమాండ్



**కేశంపేట, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** అనధికారకంగా గంజాయి మొక్కలను సాగు చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. సీఐ నరహరి తెలిపిన వివరాల ప్రకారం... ఈస్ట్ గోదావరి జిల్లాకు చెందిన రైతు కొప్పర్తి శ్రీను మండల పరిధిలోని వేముల నర్వ గ్రామంలో నివాసం ఉంటు న్నాడు. రైతు తాను కౌలుకు తీసుకున్న వ్యవసాయ భూమిలో కూరగాయలతో పాటు ఏడు గంజాయి మొక్కలను రహస్యంగా సాగు చేస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం ప్రకారం రైతు సాగు చేస్తున్న పోలీసులు గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. హిమాలయన్ హెంప్ సీడ్స్ గురించి యూట్యూబ్ వీడియోలో తెలుసుకున్న నిందితుడు ఆన్లైన్లో గంజాయి విత్తనాలను కొనుగోలు చేసి తన వ్యక్తిగత వినియోగం కోసం సాగు చేశాడని విచారణలో తేలడంతో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్టు సీఐ తెలిపారు. గంజాయి మొక్కలను సాగు చేసినా, విక్రయి ంచినా, వినియోగించినా తీవ్రమైన నేరమని హెచ్చరించారు. నిందితులకు 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు లక్ష రూపాయల జరిమానా విధించబడుతుం దని అన్నారు. గంజాయి మొక్కలను ఎవరైనా సాగు చేస్తే పోలీసులకు సమా చారం ఇవ్వాలని సిఐ నరహరి తెలిపారు.

# ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యంతో నిండు గర్భిణీ మృతి



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 18(జనంసాక్షి):** మంచాల మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన పంతంగి మనస  ఏడు నెలల గర్బ వతి శుక్రవారం ఉదయం మంచాల మం డల లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి ఐరన్ ఇంజక్షన్ కోసం వెళ్లడం జరిగింది , అక్కడున్న డ్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల  ఆమె కు ఎలాంటి బీపీ , హెల్త్ కండిష న్ చెక్ చేయ కుండా ఇంజక్షన్ ఇవ్వడంతో ఇంజక్షన్ వికటించి ఉస్మా నియా ఆసు పత్రిలో చికిత్స పొందు తూ మృతి చెందింది. వైద్యుల నిర్ల క్ష్యంతోనే నిండు గర్భిణి మృతి చెందిందని బంధువులు, గ్రామస్తులు మంచాల ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ధర్నాకు దిగారు. జిల్లా వైద్యాధికారి, కలెక్టర్, రావాలంటూ నినాదాలు చేశారు.

# బీసీ బంద్‌కు మద్దతు తెలిపిన వడ్ల నందు



**వికారాబాద్ అక్టోబర్ 18, (జనంసాక్షి):** బీసీ సంఘాలు ప్రకటించిన బంద్ లో భాగంగా వికారాబాద్ పట్టణంలో నిర్వహించిన బీసీ జేఏసీ సంఘాల ర్యాలీలో బిజెపి పార్టీ తరపున మద్దతు తెలిపిన బిజెపి నాయకులు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, మాజీ జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి, వికారాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు, సీనియర్ నాయకులు పాండు గౌడ్, పట్టణ అధ్యక్షురాలు శిరీష, వికారాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు , ఉపాధ్యక్షుడు అశోక్, నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# బీజేపీని నిలబెట్టి బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చాలి

- బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకి బీజేపీ విధానాలు నశించాలి
- సీపీఐ, ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మల్లాపూర్ కూడలి వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



**నాచారం (జనంసాక్షి):** ప్రజా కోర్టులో బీజేపీ ని నిలబెట్టి బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చడం ద్వారానే రిజర్వేషన్ల అమలు సాధ్యమని, బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకి బీజేపీ విధానాలు నశించాలని డిమాండ్ చేస్తూ నేడు బీసీ సంఘాలు తలపెట్టిన రాష్ట్ర బంద్ ను భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ),అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్),అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో మల్లాపూర్ కూడలి వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను  దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా లిఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు టి. సత్య ప్రసాద్‌లి. మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు జరిగితే బీసీ లు సామాజికంగా,ఆర్థికంగా , రాజకీయంగా అభివృధి చెందుతారని ఉద్దేశంతో కొందరు  బీసీ రిజర్వేషన్ ను కోర్టులకు వెళ్లి అడ్డుకుంటున్నారని,అన్ని పార్టీలు మద్దతు ఇచ్చినప్పుడు అసలు అడ్డుకునే వారు ఎవరని వారు ప్రశ్నించారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలైనా మొత్తం జనాభాల 50% పైన ఉన్నటువంటి బీసీలకు రిజర్వేషన్లు ఎందుకు అవకాశాలు కల్పించడం లేదని వారు ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో  సీపీఐ, ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ నేతలు గిరి బాబు, రాజ్ కుమార్, మహేష్, విజయ్, అజీమ్ పాషా, వికాస్ రెడ్డి, సురేష్, ఇంతియాజ్, సల్మాన్, బన్నీ,రియాన్, ఆరాన్, వుదీప్, చందు, ఆతిఫ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధనే ధ్యేయం

- అఖిలపక్ష నేతల డిమాండ్
- బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడమంటే బీసీల నోటికాడి బుక్కను లాగేయడమే



**తలకొండపల్లి అక్టోబర్ 18(జనంసాక్షి):** స్వతంత్ర భారతదేశంలో విద్యా, ఉద్యోగ,రాజకీయ రంగాల్లో నష్టపోయింది మా బీసీ సమాజమేనని, నష్టపోయిన సమాజానికి న్యాయం దక్కాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు అమలు పరచాల్సిందేనని అఖిల పక్ష పార్టీల నాయకులు,బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గుజ్జారి రాఘవేందర్ డిమాండ్ చేశారు.బీసీ సంఘాల పిలుపుమేరకు శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన బంద్ లో బీసీ సంక్షేమ సంఘంతో పాటు బిజెపి,కాంగ్రెస్,బీఆర్ఎస్,సీపీఎం ఎమ్మార్పీఎస్, వివిధ కుల సంఘాల నేతలు పాల్గొన్నారు.మండల కేంద్రంలోని వ్యాపారులు స్వచ్ఛందంగా తమ వ్యాపార సముదాయాలను మూసివేశారు.ప్రైవేటు,ప్రభుత్వ విద్యాసంస్థలు తమ పాఠశాలలకు సెలవు ప్రకటించాయి.అఖిలపక్షం నాయకులు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి,చత్రపతి శివాజీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా రోడ్డుపై టైర్లను వేసి నిప్పు అంటించారు.ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అనంతరం బస్టాండు కేంద్రంలో రోడ్డుపై రాస్తారోకో నిర్వహించి బీసీ బందు ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడు తూ ..బిసి రిజర్వేషన్లను జనాభాకు అనుగుణంగా పెంచి రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్ లో చేర్చాలి,పార్లమెంట్లో చట్టం చేసి బీసీలకు న్యాయం చేయాల ని పాలక ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.జనాభా పెరిగిన దృశ్య దేశం మొత్తం ఒకే విధానాన్ని కొనసాగించి 50 శాతం రిజర్వేషన్ల నిబంధ నను తొలగించి జనాభా నిష్పత్తి ప్రకారమే రిజర్వేషన్లను పెంచి అందించాలని కోరారు.

# హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 154వ అన్నవితరణ పూర్తి



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ శనివారం 154వ అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. శనివారం చేపట్టిన ఈ ఉచిత అన్నదాన కార్యక్రమంలో దాదాపు 3 వేల మంది పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయకుమార్ మాట్లాడుతూ తమ హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న భోజన వితరణ కార్యక్రమం ప్రతివారం నిరాటంకంగా సాగుతుందని, ఈ కార్యక్రమంద్వారా అన్నోర్తులకు కడుపునిండా భోజనం లభించడంతోపాటు తమకు అంతకుమించిన ఆత్మసంతృప్తి లభిస్తుందన్నారు. ప్రతి శనివారం మధ్యాహ్నం చందానగర్ పరిధితోపాటు పరిసర ప్రాంతాల్లో కొన్ని వేలమంది కార్మికుల, దినసరి కూలీల, అభాగ్యుల, అన్నార్తుల ఆకలి తీరుస్తున్న హెూప్ ఫౌండేషన్ అన్నార్తుల ఆకలి తీర్చాలన్న స్ఫూర్తితో అన్ని ఇబ్బందులను అధిగమించి తప్పకుండా భోజనాన్ని అందించడం జరుగుతుందన్నారు. శనివారంతో 154 వారాలను పూర్తి చేసుకున్న విషయాన్ని గుర్తు చేస్తూ అన్న వితరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆహుతులకు భోజనాన్ని అందించిన అనంతరం మాట్లాడు తూ తమ ఫౌండేషన్ ప్రతి శనివారం కనీసం 2 నుండి 3 వేల మంది అన్నార్తులకు ఒక పూట కడుపు నింపుతుండడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుం దని, దీనిని ఒక ఆశయంగా భావిస్తూ ఆకలితోవున్న వారికి అన్నం పెట్టడం ఒక గొప్పసేవ అని, దీనిని దృష్టిలో ఉంచుకొని చందానగర్ లో హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరాయంగా నిర్వహిస్తుండడం జరుగుతుందన్నారు. వందలమంది పేదలు నిత్యం కష్టపడి బతుకుతున్న కూలీలు కడుపునిండా భోజనం అందుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి శనివారం ఉచిత భోజనం అందజేయడంపట్ల స్థానికులు, కూలీలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, వీలైనంత సుదీర్ఘకాలం శనివారం మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని తప్పకుండా ముందుకు తీసుకెళ్తామని ఆయన భరోసాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో హెూప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల పక్షం ఆధ్వర్యంలో బిసి బంద్ విజయవంతం

**శామీర్ పేట్ (జనంసాక్షి):** బీసీ జేఏసీ పిలుపు మేరకు శనివారంశామీర్ పేట్ లో రాష్ట్ర బీసీ కార్మిక సేవ సంఘం అధ్యక్షులు డాక్టర్ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో,తుంకుంట మున్సిపాలిటీ, అలియాబాద్, ఎంసి పల్లి మున్సిపాలిటీలల్లో బీసీ బంద్ జరిగింది.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న న్యాయమైన డిమాండ్‌కు మద్దతుగా ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌ను పాటిస్తున్నారు.హకీంపేట్ డిపో వద్ద ఒక్క బస్సు కూడా బయటకు రాకుండా ఆర్టీసీ సేవలు నిలిచిపోయాయి.బంద్‌కు అఖిలపక్ష మద్దతుగా శామీర్‌పేటలో,హకీంపేట్‌లో అన్ని పార్టీల నాయకులు నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చినా,కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మొండివైఖరితో స్పందిస్తున్నది విచారకరం అని అన్నారు. మొట్ట మొదటిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపట్టింది. రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు ఆమోదించి గవర్నర్‌కు పంపినా,కేంద్రం అడ్డంకులు సృష్టిస్తోంది.బీసీల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందంటూ బంద్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం అని అఖిల పక్షం నేతలు తెలిపారు.



# సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం

- బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన నాయకులు




**తలకొండపల్లి అక్టోబర్ 18 (జనంసాక్షి):** నిరుపేదలకు సీఎం సహాయనిది వరం లాంటిదని ఏఎంసీ డైరెక్టర్ అంజయ్య గుప్తా అన్నారు.తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన పద్మ బుచ్చమ్మ, ఉప్పరమోని నరసింహా, అనారోగ్యంతో హైదరాబాదులోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందారు .బాధితులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన సిఎంఆర్ఎఫ్ రూ,60 వేల చెక్కును,పద్మ బుచ్చమ్మ,కు ఉప్పరమణి నరసింహా,లకు మంజూరైన రూ,26 వేల చెక్కులను శనివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీఎంఆర్ఎఫ్ నిధులు పేదలు మెరుగైన వైద్యం చేయించుకోవడానికి ఎంతో సహాయపడుతుందని,ఈ పథకాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో  ఏఎంసీ డైరెక్టర్ అజీమ్,డిసిసి ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి,డిగ్రీ కృష్ణ,అవాంఛ నరసింహా రెడ్డి,పుట్ట పాండు,మీసేవ మల్లేష్,బోల యాదగిరి, ఉపేందర్, పెరుమళ్ళ ఆదేశ్,తదితరులు ఉన్నారు.

# బీసీ రిజర్వేషన్ సాధనకు పార్టీలకు అతీతంగా పోరాడాలి

• ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి





**తాండూరు అక్టోబర్ 18(జనంసాక్షి):** బీసీ రిజర్వేషన్ సాధనకు పార్టీలకు అతీతంగా పోరాడాలని ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తాండూరు పట్టణంలో నిర్వహించిన బీసీ బంద్ లో పాల్గొని, సంపూర్ణ మద్దతు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఎన్నికల వరకే రాజకీయలు, జనాభా పరంగా రిజర్వేషన్స్ ఇవ్వాలనే బీసీలకు 42శాతం రిజర్వేషన్స్ కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. రాజకీయంగా, విద్యపరంగా, ఉద్యోగపరంగా రిజర్వేషన్స్ కల్పించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్స్ సాధనకై మాటలు చెప్పడం కాదు, ఎన్నికల్లో పార్టీ ఇచ్చిన మాట ప్రకారం దేశంలోనే ఏ రాష్ట్రంలో చేయని విధంగా కులగణన చేసి చూపించి తెలంగాణ రాష్టాన్ని దేశానికే ఆదర్శంగా చూపించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదని మనమందరం గ్రహించాలి .రాహుల్ గాంధీ ఇచ్చిన నినాదం ఎవరి వాట వారికీ అనేది ఓ వరం. అందరూ కలిసి రండి, బీసీ రిజర్వేషన్ల కోసం న్యాయపరంగా పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. ఎవరి స్వార్థ ప్రయోజనం కోసం వారు ఆలోచించడం కాదు, బీసీ రిజర్వేషన్స్ కోసం నాయకులంతా పార్టీలకు అతీతంగా కృషి చేయాలన్నారు. జనభాలో సగభాగం ఉన్న బీసీలకు న్యాయం జరగాలంటే రిజర్వేషన్ల అంశాన్ని రాజ్యాంగంలో 9వ షెడ్యూల్ లో చేర్చే విధంగా కేంద్రంలో ఉన్న బిజేపి పార్టీపై మనందరం ఒత్తిడి తేవాలన్నారు. ఇప్పటికే ప్రకటించిన స్థానిక సంస్థల రిజర్వేషన్లో రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా పరదర్శకంగా జరిగిందన్నారు. రిజర్వేషన్ల సాధనలో కాంగ్రెస్ పార్టీ అదేశాలతో తాండూరు నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బంద్ లో పాల్గొని సంఘీభావం తెలిపారు.

# కృషి నగర్ కాలనీలోనీ లోటస్ లేక్ వ్యూ అపార్ట్మెంట్స్‌లో బోర్ వెల్ పునరుద్ధరణ



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధి కృషినగర్ కాలనీలోని లోటస్ లేక్ వ్యూ అపార్ట్మెంట్స్ మరియు వివేకానంద అపార్ట్మెంట్స్ ఆవరణలో వాటర్ హెడ్ ఇండియా సంస్థ వారి సౌజన్యంతో 3లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన బోర్ పునరుద్ధరణ పనులు పూర్తయిన సందర్భంగా శనివారం ఆయా అపార్ట్మెంట్ల ప్రతినిధుల ఆహ్వానం మేరకు వాటర్ హెడ్ ఇండియా సంస్థ సభ్యులు, అపార్ట్మెంట్స్ అసోసియేషన్ సభ్యులతో కలసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా పాల్గొని పునరుద్ధరించిన బోర వెల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ... కృషి నగర్ కాలనీలోనీ లోటస్ లేక్ వ్యూ అపార్ట్మెంట్స్, వివేకానంద అపార్ట్మెంట్స్ లలో వాటర్ హెడ్ ఇండియా సంస్థ సౌజన్యం తో 3 లక్షల రూపాయల నిధుల అంచనా వ్యయంతో చేపట్టిన బోర్ పునరుద్ధరణ పనులు, ఇంకుడుగుంతల పనులు పూర్తయిన సందర్భంగా వాటర్ హెడ్ ఇండియా సంస్థ సభ్యులు, అపార్ట్మెంట్స్ అసోసియేషన్ సభ్యులతో కలసి ప్రారంభించుకోవడం ఎంతో శుభ పరిణామం అన్నారు. లోటస్ లేక్ వ్యూ, వివేకానంద అపార్ట్మెంట్స్ లో బోరు పునరుద్ధరణ పనులు, ఇంకుడు గుంతలను నిర్మించడం నిజంగా అభినందించదగ్గ విషయం అని, వాటర్ హెడ్ ఇండియా సంస్థ సేవలు అమోఘం అని, కాలనీలలో సామాజిక దృక్పథంతో సమాజ సేవకై వారు చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని ఉప్పలపాటి కొనియాడారు. సమాజ హితంకోసం ప్రతి ఒక్కరు సామాజిక సేవలు చేయాలని కార్పొరేటర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కృషి నగర్ కాలనీ జనరల్ సెక్రెటరీ వంశీ కృష్ణారెడ్డి, జానకి రామ్, శ్రీకాంత్ రెడ్డి, మహేందర్, కమలాకర్ రెడ్డి, రాంభూపాల్ రెడ్డి, శ్రీనివాస్, సురేష్ రెడ్డి, చంద్ర ఓబుల్ రెడ్డి, సురేష్, శ్రీనివాస్, రాధిక, లక్ష్మీ, విజయ్ కుమార్, వాటర్ హెడ్ ఇండియా సంస్థ సభ్యులు కృష్ణ, విజయరేఖ, తదితరులు పాల్గొన్నారు.

## పీజేఆర్ స్టేడియంలో 26న మాస్టర్స్ అథ్లెట్స్ జిల్లా సెలక్షన్స్

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** రానున్న డిసెంబర్ 13 మరియు14వ తేదీల్లో తెలంగాణ రాష్ట్రం పరిధి కరీంనగర్ జిల్లాలో నిర్వహించే రాష్ట్ర మాస్టర్స్ అథ్లెట్ పోటీలకు సంబంధించి రంగారెడ్డి జిల్లా మాస్టర్స్ అథ్లెట్స్ ఎంపిక ఈ నెల 26 వ తేదిన శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పిజెఆర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు మాస్టర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొండా విజయ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం సెలక్షన్స్ కు సంబంధించిన పోస్టర్ ని జిల్లా మాస్టర్స్ ప్రతినిధులతో కలిసి పిజెఆర్ స్టేడియం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాస్టర్ పోటీల్లో భాగంగా రన్నింగ్, జంపింగ్, త్రో, వాకింగ్ తో పాటు ఇతర క్రీడల్లో పోటీలు నిర్వహించనున్నట్టు తెలియజేశారు. ఆయా పోటీలలో మెరుగైన ప్రదర్శన ద్వారా ఉత్తమ ప్రతిభను కనబరిచినవారిని రాష్ట్ర పోటీలకు ఎంపిక చేయనున్నట్లు ఆయన వివరించారు. పోటీల్లో పాల్గొనేందుకు 30 సంవత్సరాలనుండి 80 వయస్సు గలవారు అర్హులని పోటీల నిర్వాహకులు పేర్కొన్నారు. కాగా ఈ అథ్లెట్ పోటీలను అక్టోబర్ 26 వ తేదీన ఉదయం 8 గంటలనుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నట్లు కొండా విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నూనె సురేందర్, జనరల్ సెక్రటరీ స్వాతి ధర్మపురి, ఉపాధ్యక్షుడు డగ్లస్, పాల్గొన్నారు.



## బీసీలకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తాం

### బిజెపి మండల అధ్యక్షుడు దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**మొయినాబాద్ అక్టోబర్ 18 (జనంసాక్షి) :** బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని మొయినాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మొయినాబాద్ మున్సిపల్ కేంద్రంలోని శనివారం నిర్వహిం చిన నిరసన కార్యక్రమంలో వివిధ పార్టీలు పాల్గొని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. బీసీల కోసం జరుగుతున్నది కేవలం నిరసన కాదని ఆత్మగౌరవ పోరాటమని ఆయన స్పష్టం చేశారు. బీసీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న బంద్ కు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని ఆయన పేర్కొన్నారు. బీసీల రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ బిజెపి నాయకులతో కలిసి నిరసన చేపట్టారు. రాష్ట్రంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సరికాదని ఆయన సూచించారు. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న గవర్నర్ రాజ్యాంగ పరిధిలో పనిచేస్తారని ఆయన తెలిపారు. బిజెపి పై ఆరోపణలు చేసే వారికి ముందు రాజ్యాంగంపై అవగాహన ఉండాలని ఆయన ఆరోపించారు. బీసీలను మోసం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న నాటకమని ఆయన ఆరోపించారు.

## చేవెళ్లలో 42 శాతం బీసీల రిజర్వేషన్ బంద్ విజయవంతం



**చేవెళ్ల, అక్టోబర్ 18 (జనంసాక్షి):** బీసీలకు 42 శాతం రిజర్వే షన్లు అమలు చేయడం కోసం తలపెట్టిన బంద్ విజయవంతంగా జరింగింది. శనివారం చేవెళ్ల మండల పరిధిలోని నిర్వహించిన బంద్ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ఆయా కుల సంఘాల నాయకులు పార్టీలకు అతీతంగా బంద్ పాల్గొన్నారు. ప్రజలు, వ్యాపారులు స్వచ్ఛంధంగా దుకాణాలను మూసివేశారు. ఆర్టీసీ బస్డిపోల నుంచి బస్ లు ఉదయం నుంచి రాక పోవడంతో ఆర్టీసీ బస్టాండ్ లో బస్ లు, జనం లేక నిర్మాణుషంగా మారాయి. సీపీఎం పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారిపై భారీగా ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే బీసీలకు రిజర్వేషన్ బిల్లును పాస్ చేసి బీసీలకు న్యాయం చేయాలన్నారు. బీసీ రిజర్వేషన్ అం దించాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి దృడసంకల్పంతో ముందుకు సాగుతున్నారని చెప్పారు. బీసీలకు అన్ని వర్గాల ప్రజలతోపాటు అన్ని పార్టీలు మద్దతు తెలుపడం హర్షనీయమన్నారు. బీసీలకు రిజర్వేషన్లు వచ్చే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు.

## జనాభా ఆధారంగా బీసీ రిజర్వేషన్లు

### బీసీ సంఘాల న్యాయమైన డిమాండ్



**దోమ అక్టోబర్ 18 (జనంసాక్షి):** శనివారం నాడు దోమ మండల కేంద్రంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం చేపట్టిన రాష్ట్ర బంధు కు కాంగ్రెస్ పార్టీ తరపున సంపూర్ణ సంఘీభావం తెలుపుతూ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయకుమార్ రెడ్డి.. పార్టీ ప్రముకులు.. నాయకులు,కార్యకర్తల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలన్న బీసీ సంఘాల డిమాండ్ న్యాయమైన, ధర్మం అయిన డిమాండ్ అని అన్నారు. బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆయన అన్నారు. బిసి సంఘాలన్నీ ఏకతాటిపై ఉండి రాజ్యాంగబద్ధంగా , ప్రజాస్వామ్య బద్దంగా.. శాంతియుత పోరాటాల ద్వారా బీసీలకు తమ వాటా దక్కేంతవరకు ఐక్యంగా ఉద్యమించాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో.. అన్ని పక్షాక మద్దతు తో బిల్లును పాస్ చేసి రాష్ట్ర గవర్నర్ కు పంపించిందని తరువాత చర్యలు ముందుకు సాగేటట్టు రాజ్యాంగ వ్యవస్థల పై వత్తిడి వచ్చే తట్టు .. ఉద్యమించాలని కోరారు... బీసీలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో చట్టం చేసి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి తెలంగాణ రాష్ట్ర బీసీలకు న్యాయం చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్. శ్రీనివాస్‌కు డాక్టరేట్ ప్రదానం

**కొడంగల్,అక్టోబర్ 18(జనంసాక్షి):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కొడంగల్‌లో వృక్షశాస్త్ర విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న ఆర్. శ్రీనివాస్ కు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ను ప్రదానం చేసింది. స్టడీ అఫ్ బయోయాక్టివ్ కాంపౌండ్స్ ఆఫ్ మెడిసినల్ ప్లాంట్స్ ట్రెడిషనల్లీ యూజ్డ్ ఫర్ జాండీస్, రీనల్ కాలికులై అండ్ బోన్ సెట్టింగ్ ఇన్ తెలంగాణా స్టేట్" అనే అంశంపై శ్రీనివాస్ తన పరిశోధన పూర్తి చేసి సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించారు. ఈ పరిశోధన ఉస్మానియా విశ్వవిద్యాలయం లోని వృక్షశాస్త్ర విభాగానికి చెందిన ప్రొఫెసర్ డా. యన్. లక్ష్మీ భవాని పర్యవేక్షణలో నిర్వహించబడింది. శోధనలో భాగంగా శ్రీనివాస్ అనేక జాతీయ , అంతర్జాతీ య పరిశోధనా జర్నల్స్ లో పత్రాలు ప్రచురించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మా కళాశాలకు చెందిన అధ్యాపకుడు అత్యున్నత డిగ్రీని పొందడం గర్వకారణం" అని పేర్కొన్నారు. అనంతరం, కళాశాల అధ్యాపకులు ,అధ్యాపకేతర సిబ్బందితో కలిసి డా. ఆర్. శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు.

# ఓటు మీది.. హామీ నాది

**డోర్ టు డోర్ ప్రచారంలో నవీన్ యాదవ్ • సంక్షేమ సారథి 'హస్తం' గుర్తుకే ఓటువేయాలని విజ్ఞప్తి**

**ఖైరతాబాద్ (జనంసాక్షి) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ డోర్ టు డోర్ ప్రచారంలో పాల్గొన్నారు. ప్రజలతో మమేకమై ప్రతి ఇంటి వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజల సమస్యలను విని, వాటి పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే కృషి చేస్తుందని





హామీ ఇచ్చారు. 'ప్రజల ఆశయాలను నెరవేర్చే శక్తి కాంగ్రెస్ పార్టీదే. అభివృద్ధి, సంక్షేమం అందించే చేతి గుర్తు కు మీ విలువైన ఓటు వేయండి" అని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.



## బీసీ రిజర్వేషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది



**మర్పల్లి, అక్టోబర్ 18 (జనంసాక్షి)** ఎన్నికల మేనిఫెస్టోలో కామారెడ్డిలో ఇచ్చిన బీసీ డిక్లరేషన్కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు శనివారం మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుండి నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. పాత బస్టాండ్ రోడ్డుపై బైఠాయించి బీసీల రిజర్వేషన్ కోసం మద్దతు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి బిఆర్ఎస్ ప్రభుత్వాలు కుమ్మక్కై బీసీల రిజర్వేషన్ల కు అడ్డుపడుతున్నాయని, బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే వారికి కడుపు మందుతుందన్నరు. ఇచ్చిన మాట ప్రకారం కులగనన చేపట్టి బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలని నిర్ణయించి శాసనసభ ద్వారా ఆమోదం తెలిపి రాష్ట్రపతి గవర్నర్ వద్దకు బిల్లును పంపించామని గుర్తు చేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో తీసుకువస్తే నోటి కాడికి వచ్చిన ముద్దను లాగేసారాన్ని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలని వినతి



**కేశంపేట, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** మండల పరిధిలోని బైర్ఖాన్ పల్లి గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని మహేశ్వరం డిపో మేనేజర్ కు బైరాన్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాఘవేందర్ రావు, నరసింహా శర్మ పంతులు వినతి పత్రాన్ని అందజేశారు. ఉదయం 6 గంటల 50 నిమిషాలకు, మధ్యాహ్నం 12 గంటల 40 నిమిషాలకు అఫ్జల్ గంజ్ నుండి బైర్ఖాన్ పల్లి మీదుగా నిడదవెల్లి గ్రామానికి బస్సు నడుస్తుందని అన్నారు. ఉదయం 9 గంటల సమయంలో అఫ్జల్ గంజ్ నుండి వయా నాగారం, కోళ్ల పడకల్ నుండి బైర్ఖాన్ పల్లి మీదుగా బస్సు సౌకర్యాన్ని కల్పించాలని డి యం ను కోరారు.

## బిజెపితోనే గ్రామాల అభివృద్ధి

**బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కల్వకోలు తిరుపతి**



**కేశంపేట, అక్టోబర్ 18 ( జనం సాక్షి ) :** భారతీయ జనతా పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కల్వకోలు తిరుపతి అన్నారు. మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో ఎంపీ నిధులు రెండు లక్షల 50వేల రూపాయలతో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ.. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం , ఐమాక్స్ లైట్ల ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయాలని ఎంపీ డీకే అరుణ కు కొద్ది రోజుల క్రితం వినతి పత్రాన్ని అందించడం జరిగిందన్నారు. స్పందించిన అరుణమ్మ ఐమాక్స్ లైట్ల ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. గ్రామ అభివృద్ధికి ఎంపీ అరుణమ్మ నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్టు తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎంపీ అరుణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శివకుమార్ , యాదగిరి, సురేష్ చారి, నారాయణ, వెంకటయ్య, శేఖర్, శ్రీను, సుమన్ రెడ్డి, జంగయ్య గౌడ్, వెంకటయ్య, యాదగిరి, రాజు, నరేష్, రామకృష్ణ పాల్గొన్నారు.

## పార్టీని బలోపేతం చేయాలి




**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కార్వాన్ నియోజకవర్గ సంఘటన్ శ్రీజాన్ అభియాన్ ప్రోగ్రాం చేపట్టారు. ముఖ్య అతిథులుగా కేంద్ర అబ్జర్వర్ శక్తి సేన గోయల్, సంగమేశ్వర్, సీతారామన్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కార్వాన్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఉస్మాన్ భాయ్, కార్వాన్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మామిడి మాధవి, జి .వనజ, గోల్కొండ దేవాలయ చైర్మన్ చంటిబాబు, సీనియర్ లీడర్ శంకర్, శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ ఆకుల చంద్రశేఖర్, కట్ట కుమారస్వామి, కార్వాన్ డివిజన్ ప్రెసిడెంట్ అల్లేరాం కుమార్, గుడిమల్కాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్, యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సంతోష్ గౌడ్, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ వినోద్ చౌక్లే, దర్శన్, ఫిరోజ్, ఏ బ్లాక్ వనజ, జియాగూడ మహిళా డివిజనల్ ప్రెసిడెంట్ సౌమ్య, గుడిమల్కాపూర్ మహిళ డివిజన్ ప్రెసిడెంట్ దుర్గా, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనగా.. పార్టీని బలోపేతం చేయాలని కోరారు.

## సిద్ధీస్ స్కూల్ అల్విన్ కాలనీ నూతన శాఖలో దీపావళి ఉత్సవాలు

**హైదరాబాద్ (జనంసాక్షి) :** అల్విన్ కాలనీ నూతన శాఖలో సిద్ధీస్ స్కూల్ శుక్రవారం దివాళీ పండుగను ఉత్సాహభరితంగా నిర్వహించింది. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకున్నారు. దీపాల వెలుగులతో పాఠశాల ప్రాంగణం చక్కగా అలంకరించబడింది. స్కూల్ డైరెక్టర్ సత్య శర్మ మాట్లాడుతూ, "దివాళీ అనేది వెలుగుల పండుగ మాత్రమే కాదు, మనం లోపల్నుంచి ప్రకాశించాల్సిన అవసరం ఉన్నదని గుర్తు చేసే సందేశాత్మక ఉత్సవం" అన్నారు. విద్యార్థుల నైతిక విలువల పెంపుకు ఈ పండుగ ప్రేరణ కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఈ దివాళీ సందర్భాన్ని పురస్కరించుకొని అల్విన్ కాలనీ నూతన శాఖలో కొత్త అడ్మిషన్లకు ఫీజు మీద ప్రత్యేక డిస్కౌంట్ ప్రకటించారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పాఠశాల యాజమాన్యానికి తల్లిదండ్రులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.





## టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి

**ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల డాక్టర్ నవ్యా చెరుకూరి**

**హైదరాబాద్, అక్టోబర్ 19 (జనంసాక్షి) :** దీపావళి పండుగలో టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల, కల్లం అంజి రెడ్డి క్యాంపస్ (హైదరాబాద్) ఎమర్జెన్సీ సర్వీసెస్ ఇన్చార్జ్ డాక్టర్ నవ్యా చెరుకూరి తెలిపారు. దీపావళిని పురస్కరించుకొని ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. దీపావళికి మన హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉందన్నారు. అందుకే దీపావళి పండుగను అత్యంత సురక్షితంగా జరుపుకోవడం ముఖ్యమన్నారు. మానవ శరీరంలో కళ్లు అత్యంత ముఖ్యమైనవన్నారు. టపాసులు కాల్చేటప్పుడు కంటిలో ఏదైనా పడితే శుభ్రమైన నీరు, సెలైన్ ద్రావణంతో శుభ్రం




చేసుకోవాలన్నారు. ఇతర పదార్థాలు ఉపయోగించ కూడదన్నారు. వీలైనంత వరకు శుభ్రంగా, పొడిగా ఉండే వస్త్రం కంటిపై కప్పాలన్నారు. గాయం పెద్దది కాకుండా ఉండాలంటే కంటిని మూసి ఉంచాలన్నారు. గాయపడిన వ్యక్తిని వెంటనే కంటి వైద్యుడు దగ్గరకు తీసుకు వెళ్లడం మంచిదన్నారు. ఈ క్రమంలో వైద్యుల సూచనలను కచ్చితంగా పాటించాలన్నారు. గాయపడిన కంటిపై ఒత్తిడి పెట్టకూడదన్నారు. ఎందుకంటే, ఇది గాయాన్ని మరింత తీవ్రతరం చేయవచ్చున్నారు. గాయపడిన కంటిని తడవడం, మర్దన చేయడం వద్దన్నారు. ఇంట్లో తయారు చేసిన ఔషధాలు ఉపయోగించడం ప్రమాదకరమన్నారు. అయిట్మెంట్స్, క్రీములు వాడకూడదన్నారు. ఇంటి చిట్కాలకు దూరంగా ఉండాలన్నారు. కంటిలో ఏదైనా పడితే దానిని స్వయంగా తీయడానికి ప్రయత్నం చేయవద్దన్నారు. గాయం చిన్నగా అనిపించినా వైద్య సహాయాన్ని ఆలస్యం చేయకూడదన్నారు. వెంటనే చికిత్స పొందడం ముఖ్యమన్నారు. గాయపడిన వ్యక్తికి వైద్య సేవలు అవసరమైతే స్వయంగా డ్రైవ్ చేయకుండా ఇతరులు తీసుకెళ్ళేలా ఏర్పాటు చేయాలన్నారు. తీవ్రమైన నొప్పి, దృష్టిలో మార్పు, అధిక రక్తస్రావం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం పొందాలన్నారు. అనుమతి ఉన్న ఉత్పత్తిదారుల నుంచి మాత్రమే టపాసులు కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. రెండు రోజులు ఎండలో ఎండిన తర్వాత ఉపయోగించాలని తెలిపారు. వీటిని కాగితపు పెట్టెలో భద్రంగా ఉంచాలన్నారు. పిల్లలు, గ్యాస్ సిలిండర్లు, నూనె పదార్థాలకు దూరంగా ఉంచడం మంచిదన్నారు. పిల్లలు టపాసులు కాల్చేటప్పుడు పెద్దలు పర్యవేక్షించడం తప్పనిసరి అన్నారు. ఒక్కసారి ఒక్కరే టపాసులు కాల్చాలన్నారు.